MAY 2025 **U/ID 30778/ULB1A**

Time : Three hours Maximum : 75 marks

PART A — (10 × 2 = 20 marks)

I క్రింది వానిలో పదింటికి 30 పదాల్లో సమాధానాలు రాయండి.

1. భాగవతంలోని భాగాలను ఏమంటారు?

2. భారతంలో తిక్కన ఎన్ని పర్వాలు రాశారు?

3. సంస్కృతంలో వేదవ్యాసుడు భారతాన్ని ఏ పేరుతో రాశాడు?

4. పోతన కాలం ఏమి?

5. భాగవతాన్ని దేనితో పోల్చుతారు?

6. దుశ్శాసనుడు ద్రౌపదిపట్ల ఎలా ప్రవర్తించాడు?

7. 'మందార మకరంద మాధుర్యములు' అందించిన కవి ఎవరు?

8. తిక్కన బిరుదులు ఏవి?

9. పోతన ఏ కవి సమకాలీకుడు?

10. ద్రౌపది ఎవరి వరముతో జన్మించింది.

11. గురువులకు ప్రహ్లాదుని పై ఎందుకు కోపం.

12. సంధి చేసుకోవడం వల్ల ఎవరికి లాభం అని ద్రౌపది భావన.

PART B — (5 × 5 = 25 marks)

II క్రింది వానిలో ఐదింటికి 200 పదాలలో సందర్భసహిత వాఖ్యలు రాయండి.

13. ఇష్టములగున్ సంధి కార్యశాంత వచనముల్.

14. పఠించెనన్నియు జలింపని వైష్ణవభక్తి పూర్ణుడై.

15. శిక్షలకుడాయడు పట్టుడు కొట్టుడుద్దతిన్.

16. పలచినట్టుల చేయుడు నేర్పులేర్పడన్.

17. వీక్షింపుము నీ కుమారు విద్యాబలమున్

18. చిత్తమే రీతి నిరంబు చేరనేర్చు

19. తడవు లేదిది నిజంబు.

PART C — (3 × 10 = 30 marks)

III. క్రింది వానిలో మూడింటికి 500 పదాలలో సమాధానాలు రాయండి. 24 వ ప్రశ్న తప్పనిసరి.

20. ద్రౌపదినివేదన ఆధారంగా తిక్కన సంభాషణ చాతుర్యాన్ని పేర్కొనండి.

21. ద్రౌపది ఆవేదనకు గల కారణాలను వివరించండి.

22. ప్రహ్లాదుని భక్తితత్వాన్ని తెలియజేయండి.

23. ప్రహ్లాదుని విద్యాభ్యాసాన్ని పరిశీలించండి.

24. (a) ఉత్పలమాలకు లక్షణం తెలిపి ఉదాహరణలతో సమన్వయించండి.

లేదా

(b) సవర్ణదీర్ఘ సంధిని తెలిపి ఉదాహరణలు రాయండి.
